

# ఆ క్షణం నుంచి..

– లాలిత్య

ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూసిన క్షణం మల్లెలతో, మొల్లలతో, విరజాజులతో, తీపితీపి వంటకాలతో స్వాగతం చెబుతూంది. జరీ అంచు తెల్లని చీర, తలనిండా మల్లెలతో గదిలో అడుగు పెట్టాను. పట్టె మంచం పైన సర్దుకుని, కొద్దిగా తలవంచుకుని కూర్చు న్నాను. అమ్మలక్కలు దగ్గరగా చేరి ఛలోక్తులు విసరుతున్నారు. పెద్ద ముత్తయిదువు అప్పగింత పాట –

"కన్యనెట్లంపుదూమా భామామణినీ...

చిన్ననాటి నుండీ..." అంటూ పాడింది.

కొందరు కళ్లొత్తుతున్నారు. నాకు మాత్రం ఎందుకో కన్నీళ్లురాలేదు. మనసు లేడిలా గంతులేస్తుంటే, తెలియని అనుభూతులు మనసుని గిలిగింతలు పెడుతుంటే అందాకా ముడిచి వుంచిన కోరికలన్నీ రెక్కలు విప్పకుని, ఎగరడానికి సిద్ధంగా వుంటే – కంట నీరు రాలేదు. తలవంచుకునే ఎదుట చూస్తున్నవి నా కళ్ళు చుట్టూ వున్నజనం ఎప్పుడు బయటకి వెళతారని.ఎక్కడో ఓ మూల భయం తొంగిచూ స్తూంది. జీవితంలో మొదటిసారిగా అనుభవంలోకి రానున్న ఆ క్షణం గురించి. ఇన్నేళ్లుగా ఈ క్షణం గురించి ఎంత చదువు చదివినా, ఎన్ని విజ్ఞాన విషయాలు విన్నా స్వాను భవం లేదు. కనుక ఏదో పెద్ద సస్పెన్స్‌లోనే వున్నాను. అన్నేళ్లు కాలేజీలో చదివిన ఈవిడకి తెలీనిదేముందని గిట్టని వాళ్ల మాటలు ఎన్నో వున్నా నా అంతరాత్మకి తెలుసు నా హద్దులు దాటలేదని. నా ఎదురుగా కూర్చున్న అతను కొన్ని గంటలముందు నా భర్తగా మారిన అతను నాకు రెండు మూడు నెలలుగా ఒకే మాదిరి పరిచయం. నా సీనియర్ పట్టుబట్టి పెళ్లిదాకా ఈడ్చుకొచ్చింది. బొత్తిగా అపరిచితుడు కాకపోయినా, జరగబోయే కార్యానికి అపరిచితుడే. మనసు ఉవ్విళ్లూరే క్షణాలు. కళ్లూ కళ్లూకలిసి నవ్వుకోమని, మనసూ మనసూ కలిపి ముచ్చటించుకోవాలని ఏదో ఆశ. ఆ ఆశలు సిగ్గుల మొగ్గలై బుగ్గలపైన నిలిచాయి. ఇన్నేళ్లుగా దాచుకున్న మధువుని అర్పించుకోవాలని, దానినుండి ఏదో మహత్తరానుభూతి పొందాలని మనసు ఉరకలు వేస్తుంది.

అతడు దగ్గరగా జరుగుతున్నకొద్దీ ఒకటే ఆనంద పార వశ్యం. మళ్లీ మనసులో ఏదో బెరుకు. చిన్న భయం. ఆ మధ్యాహ్నం అంటే పెళ్లవగానే పిన్ని దగ్గర చేరి మనసులోని భయం ఆమె ముందు పెట్టాను. ఆమె దగ్గర నాకు బాగా చనువు. పిన్ని నవ్వి భుజం తట్టి, తల నిమిరి 'ఎందుకురా అంత భయం? అబ్బాయి బాగున్నాడు. సుఖపడే తరుణం, నీ భయం నాకు తెలుసు. పదేళ్ల వెనక నేనూ ఇంత భయప డ్డానులే. తెల్లారేసరికి అన్ని భయాలూ భళ్లున తీరుతాయి–' అంది. చిన్న కుదుపుతో తేరుకుని ధైర్యం చిక్కబట్టుకున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు నా జీవిత భాగస్వామి. కొంచెం ఆత్రుతగా దగ్గరికి లాక్కున్నాడు. నాకేమో కళ్లూకళ్లూ కలిపి నవ్వుకోవాలని, మాట్లాడుకోవాలని, ఆ తరువాత ఏకం కావాలని ఆశ. అప్పుడు ఎక్కడినుండో పెద్ద దగ్గుపొర విన బడింది. అతడు తుళ్లిపడ్డట్టు ఓ నిమిషం పట్టువిడిచాడు. నాకు నవ్వొచ్చింది శబ్దం అతన్ని చలింపచేసిందని. మళ్లీ అతని సాన్నిహిత్యం. నేనింకా కోలుకోలేదు. ఏదో తీపి, చేదు కలిపి తిన్నట్టుంది. మల్లెల వాసన, ఆ వెంటనే ఎక్కడి నుండో ఎలుక చచ్చిన వాసన – రెండూ కలిపి కడుపులో తిప్పి వాంతి వచ్చినట్టయింది. అప్పుడే వాంతేమిటి? వింతగా వుంది. బాత్‌రూమ్‌కి పరుగెట్టాను. వచ్చేసరికి అదే దగ్గు పక్కగది నుండి. ఇప్పుడు గుర్తు పట్టాను మా తోటికోడలు దగ్గుతూందని. ఈసారి ఆపకుండా దగ్గు. ఆయన అదిరి పడ్డాడు. కళ్లు ఎరుపెక్కాయి. చిరాగ్గా పక్కకు తిరిగాడు. నాకు ఏదో ఆరాటం. అటు పక్కకు వెళ్ళాను. మళ్లీ దగ్గు. ఆయన కరుగ్గా 'పడుకో' అన్న ములుకుల్లాంటి పలుకులు చెవిలో గుచ్చుకున్నాయి. నెమ్మదిగా వెనక్కి నడిచి అతడికి దూరంగా జరిగి ముడుచుకుని పడుకున్నాను. సాయంత్రం వికసించిన మనసూ ముడుచుకుపోయింది. తలుపేదో ఎక్కడో దభీమని తెరుచుకున్నట్టు, అటునుండి ఈదరగాలి విసురుతున్నట్టూ వుంది. మళ్లీ మల్లెల సుగంధం. ఇటు తిరిగాడతడు. ఎదో దుర్గంధం మల్లెలలో మళ్లీ కలిసింది. ముక్కు పగిలిపోతోంది. బయటకు పరుగెత్తి హాయిగా

ఆయన కరుగ్గా 'పడుకో' అన్న ములుకుల్లాంటి పలుకులు చెవిలో గుచ్చుకున్నాయి. నెమ్మదిగా వెనక్కి నడిచి అతడికి దూరంగా జరిగి పడుకున్నాను. సాయంత్రం వికసించిన మనసూ ముడుచుకుంది. తలుపేదో ఎక్కడో దభీమని తెరుచుకున్నట్టూ, అటునుంచి ఈదరగాలి విసురుతున్నట్టూ వుంది. మళ్ళీ మల్లెల సుగంధం. ఇటు తిరిగాడతను.

3-2-95 ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

ఎక్కడో ఓ మూల అందరికీ దూరంగా పడుకుని నిద్రపోవాలనిపించింది. కిటికీలు, తలుపులు అన్నీ మూసున్నాయి. తెరవడం ఎలా? ఎక్కడి నుండి ఈ అపశ్రుతి? దగ్గు -దగ్గు - దగ్గు. చెవులు పగిలిపోతున్నాయి. నిద్రమాట మరిచి ఆలోచనలతో యుద్ధం చేస్తూ చీకటి తెర ఎప్పుడు దిగుతుందా అని ఎదురు చూస్తూ రాత్రంతా గడిపాను.

తెల్లవారగానే తలుపులు తీసుకుని ఎదుటపడింది తోడికోడలు. పళ్లన్నీ బయటపెట్టి నవ్వింది. ఆ నవ్వులో ఆనందం లేదు. ముఖమంతా నలుపెక్కి పాక్కి వుంది. "నీకు దక్కిన అదృష్టానికి నీవు దేవుడికి దండం పెట్టుకోవాలి" అంది అదోలా. అతడు లేచి నన్ను పలకరించలేదు. ఆవిడా, అతనూ పక్కగదిలోకి వెళ్లారు. ఆ తరువాత కోటు తొడుక్కుని బయల్దేరారు. నాకు ఒకటే ఆశ్చర్యం. పెళ్లయిన తెల్లవారే పనికివెళ్లాలి కాబోలు అనుకున్నాను ఉక్రోషంగా. నేనే ధైర్యం చేసి "వెళ్లాలా" అని అడిగాను.

"అవును పనుంది" అన్నారు. "ఆయనకి పని ముఖ్యం" అంది పక్కనే వున్న తోటికోడలు. వేలు చూసాను. "పెళ్లి ఉంగరం ఏదీ" అనడిగాను. "వదిన పెట్టుకుంది" అన్నారు.

"అమ్మావాళ్లిచ్చారు కదా" బాధగా అన్నాను. "మా చిన్నాడి పెళ్లికి పెట్టమని ఇచ్చారు" అందావిడ దర్పంగా. ఇదేమిటని మనసు గోల చేసింది. ఆ తరువాత ఆమె రెండు రోజులుంది. అన్నీ తు.చ. తప్పకుండా ఆమె చెప్పినట్టు జరుగుతున్నాయి. నేను పరాయిదానిలా ఓమూల ముడుచుకుని కూర్చుంటున్నాను. తరువాత ఆవిడ వెళుతూ వెళుతూ బోలెడు బాధ వెళ్లగక్కుకుంటూ వెళ్లిపోయింది. మావారి కళ్లూ, ఆవిడ కళ్లూ ఎరుపెక్కి రక్తం పూసుకున్నట్టున్నాయి. ఆవిడ వెళ్లాక ఉలకకుండా పలకకుండా పరధ్యానం. "అన్నావదినా వెళ్లారన్న బాధా?" నెమ్మదిగా ప్రశ్నించాను.

"అవును. ఆవిడకు నేనంటే ప్రాణం. నా కోసం ఏమైనా చేస్తుంది". "అంటే?" "నాకు కారు లేదని తన వడ్డాణం అమ్మి డబ్బిస్తానంది".

"ఇచ్చిందా? అందుకే పెళ్లి ఉంగరం ఇచ్చేశారా?"

"నేనే వద్దన్నాను. ఉంగరం నా ఇష్టం".

ఆ తరువాత ఎక్కడున్నా ఆమె ప్రభావం అతడిమీద ఎంతగా వుందో గ్రహించాను. చివరికి తెగించి అడిగాను.

"ఈ అనురాగం ఎందాకా? దేవుడి సాక్షిగా చెప్పండి".

నగ్నసత్యం బయటపడింది- "అయిదారేళ్లుగా".

"అయితే అబ్బాయి?" తెలియదన్నారు. ప్రపంచం తలక్రిందులైనట్లనిపించింది. పట్టపగలే చిమ్మచీకట్లు కమ్మినట్లయింది. ముందున్న నిండుజీవితం ఏం చెయ్యను? ఎప్పటిలా ఆవిడ వస్తూపోతూ పెత్తనం చలాయిస్తూనే వుంది. నేను ఉద్యోగం చేయకూడదని ఆవిడ షరతు. చేస్తే సంసారం వదులుకోవాలని. అప్పటికే కడుపులో జీవం కదులుతోంది. ఏంచెయ్యను? పిల్లలంటే ప్రాణం నాకు. నా ప్రాణంకన్నా ప్రాణం. అందరు తల్లుల్లాగే ఆ పాశం నన్ను కట్టిపడేసింది. నా కలలన్నీ కల్లలై పిల్లలను కళ్లల్లో పెట్టుకుని కష్టాలు, నష్టాలు భరించాను.

పదేళ్లు గిర్రున తిరిగాయి. మూడో వాడింకా చిన్నవాడు. ఆ సమయంలో మళ్లీ ఇంకో తోడు కావాలనిపించిందాయనికి. ఈసారి టైపిస్టు. కుండబద్దలు కొట్టినట్టు నిజం



కక్కుతూనే వున్నారు. "నీ దగ్గర నాకు దాపరికం లేదు. నేను చాలా నిజాయితీకల మనిషిని" అని తేల్చేశారు. మనసు బండబారిపోయింది. ఎవరికి చెప్పినా నమ్మని నిజం నన్ను వెక్కిరిస్తూనే వుంది. బయట ప్రపంచానికి అతడు చాలా మంచివాడు. మిసమిసలాడే రంగుతో ఆకర్షణీయమైన రూపం. స్త్రీల సమానత్వం గురించి చాలా నిజాయితీగా మాట్లాడే పెద్దమనిషి.

మరో పదేళ్లు రచనలతో, సంగీతంతో కాలం గడిచింది నాకు. అప్పుడప్పుడు అక్కడక్కడా నా అభిప్రాయాల ప్రభావం రచనల్లో చోటు చేసుకుంటూనే వుంది. అలా నన్ను నేను ఓదార్చుకోగలుగుతున్నాను.

ఇరవై యేళ్లు, గడిచిపోయాయి. అమ్మాయి పెళ్లీడుకొచ్చింది. అప్పుడు నా స్నేహితురాలనుకున్న ఒక గాయని ఆయనకు దగ్గరయింది. "నీ భర్త నావెంట పడుతున్నాడు" అని నా దగ్గర, "నీ భార్య ఒకతి మధ్యలో" అంటూ ఆయన దగ్గర.

"ఛీ! ఛీ! ఏం మనుషులు" అంది మనస్సు. ఈలోగా బాగా గట్టిపడిపోయిందేమో బాధపడలేదు. నా మనసు కొంటెగా ప్రశ్నించింది ధైర్యం చేసి నా భర్తకు ఓ మాట చెవిన వేస్తే!

"నేనూ ఒకరిని ప్రేమిస్తున్నాను"- అని.

"భరించగలడా? భరించే శక్తి అతడికుందా?" ●